## వైకుంఠధామాల్లో సమస్యలను పరిష్కరిస్తాం

పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్, జనవరి 18 :** డివిజన్‌లోని వైకుంఠధామాల్లో సమస్యలను పరిష్కరిస్తామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో మైనార్టీ, కురుమ, రెడ్డి వైకుంఠధామాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లోని అన్నికులాల వైకుంఠధామాలకు నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డీఈ వెన్నలగౌడ్, ఏఈ వినీత్‌రావు, నాయకులు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, శ్రీనివాస్, అశోక్ చారి, సుందర్, శ్యామ్, అప్సర్, రాజ్యలక్ష్మి, ఆండాలు, సత్యవతి, లక్ష్మి,శారద, ఉమా, జయమ్మ, అబ్బుబాయి, మహమూద్, మజీద్, నీజర్, అలి, హసేన్, అలీముద్దీన్, వెంకటేష్, కృష్ణ, హనుమంతు, రఘు, ఐలయ్య, ఎర్ర శ్రీనివాస్, చంద్రారెడ్డి, వీరారెడ్డి, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చర్లపల్లి చెరువు వద్ద చెత్తను తొలగించిన ప్రభుత్వ మింట్ పరిశ్రమ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ తివారి, అధికారులు, కార్మికులు

**చర్లపల్లి, జనవరి 18 :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐజీ మింట్ హైదరాబాద్ యూనిట్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ తివారి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెక్యూరిటీ, ప్రింటింగ్, మిటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఐజీ మింట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ పఖ్వాడ కార్యక్రమాన్ని చేపట్టి చర్లపల్లి చెరువు వద్ద ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు అధికారులు, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అదనపు జనరల్ మేనేజర్లు బాలాజీ, గంధం, జాయింట్ జనరల్ మేనేజర్ శైలేష్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ అతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**ఘట్‌కేసర్, జనవరి 18:** సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా సీపీఎం కమిటీ సభ్యురాలు ఎన్ సబిత కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు జరుగనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు మహాసభల్లో పాల్గొనాలని కోరారు.

మల్లాపూర్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్‌లోని ప్రగతినగర్‌లో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**మల్లాపూర్, జనవరి 18:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్‌లో శనివారం రేషన్‌కార్డు లబ్ధిదారుల క్షేత్రస్థాయి సర్వేను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ బిల్ కలెక్టర్ ముఖేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీకి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో సర్వే నం. 43,44,45 లోని ఎన్ఎఫ్‌సీ కంపెనీ ప్రహరీకి ఆనుకొని ఉన్న టీఎస్ఐఐసీకి చెందిన ఖాళీ స్థలంలో స్థానిక కాలనీవాసులకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్, పార్కును ఏర్పాటు చేయాలని శనివారం ఎంపీ ఈటల రాజేందర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని, రెండు మూడు రోజుల్లో ఆస్థలాన్ని పరిశీలిస్తానని ఎంపీ పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**రామంతాపూర్:** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శనివారం శనివారం రామంతాపూర్ డివిజన్ శాంతినగర్‌లో రూ.40 లక్షల నిధులతో చేపడుతున్న వరదనీటి కాలువ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రగతినగర్‌లో అభివృద్ధి చేసిన పార్కును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి,నాగేశ్వర్‌రావు,కుమారస్వామి,నారాయణ దాసు,నాగేశ్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి,బి. వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, రాజ్‌గోపాల్, ప్రభాకర్‌యాదవ్, పరమేశ్వర్, వెంకట్‌రెడ్డి,సత్యం సాగర్,గంగాధర్,రమేశ్‌రెడ్డి,శ్రీకాంత్‌గౌడ్,చిన్నబాబు,ఇంద్రసేనారెడ్డి,వీణ పాల్గొన్నారు.

### ఐఐసీటీ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**ఉప్పల్:** హబ్సిగూడలోని ఐఐసీటీ కార్యాలయంలో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. హబ్సిగూడ నుంచి నాచారం వెళ్లేదారిలో ఇరువైపుల ఐఐసీటీ కార్యాలయం గోడల మధ్య రోడ్డు ఇరుకుగా ఉందని, దీనితో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత సమస్య పరిష్కారానికి తమవంతు తోడ్పాటు అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

### సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే 'బండారి'

### ఎమ్మెల్యేను కలిసిన దళిత సంఘాల నేతలు

దళిత పీహెచ్‌డీ స్కాలర్ దీప్తి మృతికి కారణమైన నాచారం పోలీసులపై చర్యలు తీసుకునేవిధంగా డీజీపీ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ నాచారం దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని నాచారం దళిత సంఘాల నేతలు కోరారు. నాచారంలో జరుగుతున్న విషయాలను సీపీ దృష్టికి తీసుకువెళ్లామని, చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరుగబోయే దళిత సంఘాల నిరసన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం దళిత సంఘాల నాయకులు రాధాకృష్ణ, అంజి, ప్రమోద్‌కుమార్, హరిబాబు,నాగరాజు,శివ్‌కుమార్,అశోక్‌బాబు ఉన్నారు.

## పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తాం:ఎమ్మెల్యే

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జనవరి 18:** పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందజేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.

శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రూ.9.11లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లకు చెందిన స్వప్న, గోపాల్, ఆస్మాయిల్, వినయ్, నవీన్, శ్రీనివాస్, గోపాల్‌రావు, విష్ణువర్ధన్ రెడ్డి, రా హుల్,వెంకట్ రెడ్డి, రణిభాయ్, శాలిని, ధనుంజయ్, మాదగిరి, గోవర్ధన్, మీనాక్షి, ఆండాలు, జహంగీర్‌కు ఎమ్మెల్యే అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

**శామీర్‌పేట, జనవరి 18:** సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ సీఎంసహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. మంజూరైన రూ.52500 ల చెక్కును శనివారం ఆమె కుమారుడు భిక్షపతిగౌడ్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, ఉన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నోవాటీయా-2025ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ టి.రఘునాథ్‌రావు

**మేడ్చల్,జనవరి 18:** పోషకాహారం, ఆహ్లాదకరమైన వాతావరణంతో సంపూర్ణ ఆరోగ్యమని డీఎంహెచ్‌వో డాక్టర్ టి.రఘునాథ్ స్వామి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్‌లోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శనివారం నోవాటియా - 2025 పేరుతో ట్రెడిషనల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దేశంలోని వివిధ రాష్ట్రాల పండుగలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రత్యేకతలను విద్యార్థులు కండ్లకు కట్టినట్టుగా వివరించారు. ఫ్రెషర్స్‌లో విద్యార్థులు స్కిట్స్, డాన్స్‌లతో అలరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.గోపాల్‌రెడ్డి, కార్యదర్శి సి.వసంతలత, సీఈవో సీ.అభినవ్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు సీ.ఐశ్వర్య, సీ.అభినవ్‌రెడ్డి, డీన్ వెంకట రమణయ్య, డైరెక్టర్ డాక్టర్‌అలీబేగ్, సూపరింటెండెంట్ డాక్టర్ బీఎన్.రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, మేనేజర్ జే.దుర్గా ప్రసాద్‌రెడ్డి, ఏవో పూర్ణచందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖైదీలకు న్యాయ సహాయం అందించేందుకు కృషి

**చర్లపల్లి, జనవరి 18:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారాగారాల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సభ్యులు సీహెచ్.పంచాక్షరి పేర్కొన్నారు. శనివారం చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని జిల్లా న్యాయ సేవా సదన్ కార్యదర్శి జస్టిస్ కిరణ్‌కుమర్‌తో కలిసి సందర్శించి పలు బ్యారక్‌లలో ఉంటున్న ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవసదన్‌లు ఎంతగానో కృషి చేస్తున్నాయని, ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కేంద్ర కారాగారంలోని భోజనశాల, వైద్యశాల, ఖైదీలు పండిస్తున్న వ్యవసాయం, పరిశ్రమల యూనిట్లను పరిశీలించి జైలు అధికారులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ రాంచంద్రం, డిప్యూటీ సూపరింటెండెంట్లు కాళిదాస్, శశికాంత్, రత్నంలతో పాటు జైలర్లు, డిప్యూటీ జైలర్లు, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారంలోని ఖైదీలు పండిస్తున్న వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి పంచాక్షరి, జిల్లా కార్యదర్శి జస్టిస్ కిరణ్‌కుమార్ తదితరులు

## గ్రామ కంఠం భూమి కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలి

**కీసర, జనవరి 18:** మండల కేంద్రంలోసర్వేనెంబర్ 362లో సుమారు 1500 గజాల గ్రామ కంఠం భూమిని రాంపల్లిదాయరకు చెందిన బిట్ల చిరంజీవితో పాటు వారి కుటుంబ సభ్యులు కలిసి కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని బంగారు మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు గట్టు మైసమ్మ జాతర

**ఘట్‌కేసర్, జనవరి 18:** ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం జరిగే గట్టు మైసమ్మ తల్లి జాతర ప్రశాంతంగా జరిగేలా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి అన్నారు.ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం జరుగనున్న శ్రీగట్టు మైసమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాల నిఘా నీడలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కుఅంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ జాతరలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొననున్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

**ఉప్పల్, జనవరి 18:** బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేలా చూడాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు.

నాచారం అంబేద్కర్ విగ్రహం సమీపంలో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు సంబంధించి నాలా డైవర్షన్ పనులు శనివారం ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను కార్పొరేటర్, అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్టబుచ్చన్న, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, దాసరి కర్ణ, మక్బూల్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రిమల్లె వాగు రోడ్డుకు మరమ్మతులు

**ఘట్‌కేసర్,జనవరి18:** ఘట్‌కేసర్ పట్టణం నుంచి గట్టు మైసమ్మ తల్లి జాతరకు భక్తులు వెళ్లేందుకు ఎర్రిమల్లె వాగు రోడ్డుకు మరమ్మతులు పూర్తయ్యాయి. ఘట్‌కేసర్ పట్టణం నుంచి గట్టు మైసమ్మ ఆలయానికి పద్మారెడ్డి గార్డెన్ మీదుగా వెళ్లే ఎర్రిమల్లె వాగు రోడ్డు వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతినటంతో మున్సిపల్ నిధులతో మరమ్మతులు చేయించారు. ఆ రోడ్డును శనివారం మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎర్రిమల్లె వాగు రోడ్డు నిర్మాణంతో భక్తులు ఆలయానికి సులువుగా వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం మాజీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంగయ్య యాదవ్, ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### తల్లి మందలించడంతో కూతురు ఆత్మహత్య

**పోచారం,జనవరి18:** కుట్టు మిషన్ పాడుచేసిందని తల్లి తిట్టడంతో కూతురు ఇంట్లో ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పోచారం పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 18న జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ వెంకటాద్రిటౌన్ షిప్‌లో తల్లిదండ్రులతో నివాసం ఉంటున్న కావ్య (15) 7వ తరగ తరగతి వరకు చదివి ఇంట్లో ఉండి కుట్టు మిషన్ నేర్చుకుంది. కుట్టు మిషన్ చెడగొట్టిందని తల్లి మందలించడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.గమనించిన కుటుంబ సభ్యులు నీలిమా దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే కావ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోచారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### క్రీడాకారుడికి ఆర్థిక సాయం

**మన్సూరాబాద్:** పారా త్రోబాల్ క్రీడలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి భారత జట్టులోకి ఎంపికైన దివ్యాంగ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించేందుకు మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్ కాలనీ రెడ్డి సంఘం ముందుకు వచ్చింది. సహారాస్టేట్స్‌కాలనీ కాంప్లెక్స్‌లోని సహారారెడ్డి సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో దివ్యాంగ క్రీడాకారుడు చింటూరెడ్డికి రూ. 21 వేల ఆర్థిక సహాయం అందజేసి ఘనంగా సన్మానించారు.

# పొంచిఉన్న ప్రమాదం

- ★ లక్ష్మీగణపతి కాలనీకి ఆనుకుని భారీ తవ్వకాలు
- ★ ఫిర్యాదు చేసినా..పట్టించుకోని అధికారులు

లక్ష్మీగణపతికాలనీ ఇండ్లకు ఆనుకుని చేపట్టిన తవ్వకాల్లో భారీస్థాయిలో నీరు నిలిచి చెరువును తలపిస్తున్న దృశ్యం

**బోడుప్పల్, జనవరి18:** బోడుప్పల్ నగరపాలక సంస్థ 11వ డివిజన్ హేమానగర్ సమీపంలో క్రితికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ యాజమాన్యం ఫ్రీలాంచ్ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేపట్టింది. సుమారు 140మందికి కుచ్చుటోపి పెట్టి కోట్లు మూటగట్టుకున్న రియల్ ఎస్టేట్ సంస్థ సర్వేనంబర్ 215లో సుమారు 3ఎకరాల విస్తీర్ణంలో అనుమతులు లేకుండా లక్ష్మీగణపతికాలనీ ఇండ్లను ఆనుకుని భారీ సెల్లారు తవ్వకాలు చేపట్టింది.అనివార్య కారణాల వల్ల నిర్మాణపనులు ఆదిలోనే నిలిచిపోయాయి. కానీ లక్ష్మీగణపతి కాలనీకి ఆనుకుని 20నుంచి 25ఫీట్ల మేర తీసిన గుంతల్లో భారీగా వర్షపునీరు చేరుకుని చెరువును తలపిస్తుంది. ఇండ్ల కిందకు నీరుచేరి ఎక్కడ కూలుతాయోనని కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అందిన కాడికి దండుకుని క్షేత్రస్థాయి పరిశీలనలు లేకుండా అనుమతులు మంజూరు చేస్తున్న అధికారులు ఫిర్యాదు చేసినా తమగోడు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. 3 ఎకరాల విస్తీర్ణంలో పెద్దపెద్ద గోతులు తీసి గాలికి వదిలి కాలనీవాసుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక కమిషనర్ రామలింగానికి బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందినకాడికి దండుకుని అనుమతులు జారీచేస్తున్న అధికారులు, ఓట్లకోసం తలుపులు తట్టే నాయకులు ఎవరూ సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

### కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

ఫ్రీలాంచ్ పేరిట గాలిలో మేడలు కట్టడానికి బోడుప్పల్ సర్వేనంబర్ 215లో 3ఎకరాల విస్తీర్ణంలో పెద్ద పెద్ద గోతులు తీసి గాలికి వదిలివేయడంతో లక్ష్మీగణపతి కాలనీవాసులను భయభ్రాంతులకు గురవుతున్నారు. కమిషనర్ రామలింగానికి ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అనుకోని ప్రమాదం జరిగితే అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాలి.

**-సంతోష్‌రెడ్డి (లక్ష్మీగణపతి కాలనీ అధ్యక్షుడు)**

## కీసరలో కొనసాగుతున్న సర్వే

**కీసర జనవరి 18:** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి ఆదేశానుసారం కీసర వార్డులో మున్సిపల్ అధికారులు రేషన్ కార్డుల కోసం ఇంటింటికి తిరిగి సర్వేను మొదలుపెట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్నతో పాటు దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21 నుంచి గ్రామ సభలు

**శామీర్‌పేట, జనవరి 18:** గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మమతాభాయి, ఎంపీవో వినుత్న సూచించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ పంచాయతీల వారీగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపి క చేస్తామని పేర్కొన్నారు. 21న అలియాబాద్‌లో గ్రామ సభ, బాబాగూడ, బొమ్మరాశిపేటల్లో వార్డు సభ్యులు, 22న పొన్నాల్, లాల్‌గడి మలక్‌పేట, 23న తుర్కపల్లి, యాడారం, మురహర్‌పల్లి, 24న శామీర్‌పేటలో వార్డు సభ, మజీద్‌పూర్‌లో గ్రామ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఘట్‌కేసర్, జనవరి 18:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని మాజీ ఎంపీపీ, బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన కొమ్మిడి మహిపాల్ రెడ్డిని అవుషాపూర్ మాజీ సర్పంచ్ కావేరి మశ్చేందర్ రెడ్డి దంపతులు సన్మానించగా సుదర్శన్ రెడ్డి అభినందనలు తెలిపారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డిని సన్మానిస్తున్న సుదర్శన్ రెడ్డి తదితరులు

## ఐఎంఎస్ కౌన్సిల్ సభ్యుడిగా ప్రొఫెసర్ ప్రద్యూమ్ కుమార్ సాహూ

ప్రొఫెసర్ ప్రద్యూమ్ కుమార్ సాహూ

**జవహర్‌నగర్, జనవరి 18:** కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ(ఐఎంఎస్) సభ్యుడిగా బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ గణితశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రద్యూమ్ కుమార్ సాహూ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఐఎంఎస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆచార్య ఎంఎం శికారే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్1 నుంచి 2028 మార్చి 31వరకు ఈ పదవీలో కొనసాగుతారన్నారు. కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ సభ్యుడిగా ఎన్నికైన సాహూకు బిట్స్ పిలానీ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## వెనుకబాటు కులాలకు న్యాయం జరగాలి

**మల్లాపూర్, జనవరి 18:** బీసీ కుల గణనతో వెనుకబాటు కులాలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ బీసీ హక్కుల వేదిక కన్వీనర్ కంబోజి వెంకటేశ్వర్లు, కో- కన్వీనర్ భైరాజు వెంకటాచారిలు శనివారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కన్వీనర్ కో-కన్వీనర్

# ఆరోగ్య సేవలను విస్తరిస్తాం: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యాకేందర్ రెడ్డి

**మల్కాజిగిరి, జనవరి 18:** ఆరోగ్య సేవలను విస్తరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురించి ఎమ్మెల్యేకు మెడికల్ ఆఫీసర్ యాకేందర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నత్త నడకన సాగిన అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎట్టకేలకు జిల్లా వైద్య అధికారి రఘుథస్వామి ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**చర్లపల్లి, జనవరి 18:** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ కుషాయిగూడ నాగర్జుననగర్ కాలనీలో నివాసముండే సత్యనారాయణ, స్నేహ(22) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ అద్దె ఇంట్లో ఉంటుంది రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. శనివారం ఉదయం సత్యనారాయణ ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో ఇంటి యాజమాని భాస్కర్‌చారి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఇంట్లోకి వెళ్లి చూడగా స్నేహ మృతి చెంది ఉండటంతో వెంటనే సత్యనారాయణ కోసం వాకబు చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. సంఘటనా స్థలాన్ని మల్కాజిగిరి అదనపు డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, సీఐ అంజయ్య, ఎస్సై నిర్మల వెంకన్నలు సందర్శించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధుడు అదృశ్యం



డేవిడ్(ఫైల్)

**జవహర్‌నగర్, జనవరి 18:** మతిస్థిమితం లేని వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి శివాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ శివాజీనగర్‌లో ఆకుల డేవిడ్, భార్య శ్రీలత, పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఆకుల డేవిడ్(51)కి కొంత కాలంగా ఫిట్స్ వస్తూ మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తుంటాడు. ఈనెల 3న రెండుసార్లు ఫిట్స్ వచ్చి తగ్గిపోయింది. ఈ క్రమంలో కుటుంబసభ్యులంతా నిద్రకు ఉపక్రమించగా... డేవిడ్ కనిపించలేదు. దీంతో డేవిడ్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUGDE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

O.S.NO. 339 OF 2012

BETWEEN:
**T. Devender Rao & Ors** ... PLAINTIFF
AND
**Sri M.Venkata Narsaiah & Ors** ... DEFENDANTS

To,
1. **Sri. M.Narendra Babu**, S/o.Sri M. Bhaskara Rao, Aged about 48 yrs, Occ:Business, R/o. Flat No.302, Lotus Apartments, Plot No.194, Sainikpuri, Secunderabad.
2. **Mr.Dokuri Madhusudhan Reddy**, S/o.Sri Dokuri Narasimha Reddy, Aged about 39 yrs, Occ: Business, R/o.5-9-207/3/1, EmployeesColony,Yapral, Secunderabad.
3. **Smt. BudhiParvathamma**, W/o. Budhi Malla Goud, D/o. Late Mandala Babaiah, Aged about 72 yrs, Occ: Housewife, R/0.5-1-199, Bupeshunagar, JJ Nagar Colony, Yapral Village, Medchal - Malkajgiri District. (Died as per LR's)
4. **B. Surender Goud**, S/o. Late Smt. Budhi Parvathamma, Aged Major, Occ: Not known to Petitioners, R/0.5-1-199, Bupeshunagar, JJ Nagar Colony, Yapral Village, Medchal - Malkajgiri District.
5. **B. Niranjan Goud**, S/o. Late Smt. BudhiParvathamma, Aged Major, Occ: Not known to Petitioners, R/0.5-1-199, Bupeshunagar, JJ Nagar Colony, Yapral Village, Medchal - Malkajgiri District.
6. **Smt. Suhasini**, D/o. Late Smt. BudhiParvathamma, W/o. Sri. T. Narsing Goud, Aged Major, Occ: Not known to Petitioners, R/o. H.No. 3-112, Balapur, Badangpet, Hyderabad - 500 058
7. **Smt. P. Sunitha**, D/o. Late Smt. Budhi Parvathamma, W/o. P. Srinivas Goud, Aged Major, Occ: Not known to Petitioners, R/o. H.No. 1-116/8, Sarangpur, Nizamabad Mandal, Nizamabad-503 186

Whereas the above-named Plaintiffs have filed the above suit O.S No. 339 OF 2012 on the file of Hon'ble Principal District Judge, Medchal Malkajgiri District at Kushaiguda against Sri M.Venkata Narsaiah & others more particularly you the above-mentioned addressee who have been arrayed as Defendant Nos. 10 to 16, seeking a relief of specific performance along with other consequential reliefs.

The Honorable court has posted the matter to **24-01-2025** at **10:30 A.M** for your appearance before the ***Hon'ble Principal District Judge, Medchal Malkajgiri District at Kushaiguda***. Kindly note that in the event of your non-appearance on the said next date of hearing, the matter will be proceeded with ex-parte.

**(ISSUED UNDER THE ORDERS OF THE COURT)**

**B. VISHNU RAO, Advocate**
Ground Floor, SVSKL Mansions, 3-6-369/A/18, Street No.1, Himayathnagar, Hyderabad - 500 029.